# హౌజ్‌వైఫ్

-లలితా విజయ్‌కుమార్

**పె**ళ్లికి ముందు తనకిష్టమయిన, తెల్లవారు జామున వినే సుప్రభాత పాత పెళ్లయింతర్వాత నాలుగేళ్లుగా గూడ్సుబండి కూతలా మారిపోయింది సుబ్బారావుకు.

'స్వర్ణం', 'బంగారం', 'ఆరమ్' ఇలా మారుపేర్లు ఎన్నున్నా సుబ్బారావ్‌కు మాత్రం తన పెళ్లాం 'కనకం' గానే తెలుసు. ఎందుకంటే కనకానికి, తల్లిదండ్రులు ఆ పేరయితే పెట్టారు గానీ, దానికుండే లక్షణాలేవీ మచ్చుకు కూడా లేవు మరి. అందుకే సుబ్బారావ్ కనకాన్ని వట్టి 'కనకం'గానే చూస్తాడు.

"ఏయ్! మొద్దు సుబ్బా! నిద్రపోయింది చాలుగానీ లే!" లేచి పాల పాకెట్స్ తెచ్చి స్టౌమీద పెట్టు పో." గూడ్సుబండి కూతలా వినిపించేసరికి అదిరిపడ పక్క మీది నుంచి లేచి కూర్చున్నాడు సుబ్బారావ్. నాలుగేళ్లుగా ఈ కూత కొత్తం కాకపోయినా, వైవాహిక జీవితంలో ఇక సుప్రభాత యోగం లేనట్టేనా అనుకుంటూ నిట్టూర్పుగా పాలకోసం వెళ్లాడు.

మధ్యరాత్రి దాకా సీరియల్స్ చూసీ చూసీ తెల్లారు జామున నిద్రపట్టే అలవాటున్న కనకానికి, పెందలాడే లేచే అలవాటు ఎన్నడో పోయింది. పాపం! సుబ్బారావ్ పొద్దున్నే లేచి పొయ్యి వెలిగించాల్సిందే.

పెళ్లికి ముందు తన బాబాయ్ 'కామేషం' చెప్పూడు మాటలు వినడం వల్లే తనకీ కష్టాలన్నది సుబ్బారావు 'వే(రో)దన'. కామేషం భార్య తాయారు ఓ గవర్నమెంటు ఆఫీసులో క్లర్కు. ఆవిడ ఉద్యోగం చేయబట్టే తనను నానాయతనా పెడుతుందనేది కామేషం 'కామెంటు'. ఆడది వంటా వార్పూ చేయకుండా ఉద్యోగం అంటూ ఊళ్లేలితే మగాడికి ఇంటి చాకిరీ తప్పదనేది అతని 'సెంటిమెంటు.' అది కాస్తా సుబ్బారావుకు నూరిపోయడంతో ఎందరో ఉద్యోగాలు చేసే సంబంధాల్ని కాదని కనకాన్ని 'హౌజ్‌వైఫ్'గా తన నెత్తిన కూర్చుంటుందని ఊహించలేకపోయాడు.

ఎంచక్కా 'హౌజ్‌వైఫ్' అయితే ఇంటిపట్టున ఉండి వేళకు ఇంత వండిపెట్టి మొగుడ్నీ, పిల్లల్ని చూసుకుంటుందని పెళ్లికి ముందు బాబాయ్ చేసిన గీతోపదేశం వినబట్టే సుబ్బారావ్ పని కుడితిలో పడ్డ ఎలుకలా తయారయిందిపుడు.

కనకం పేరుకు 'హౌజ్‌వైఫ్' అయినా గవర్నమెంటాఫీసుల్లో ఉద్యోగస్థులు వెలగబెట్టే దర్జాకేం తక్కువ లేదా ఇంట్లో కనకానికి. "ఏయ్! ఎవరక్కడ? అంటే ఆ! నేనే! సుబ్బారావ్‌ని' అనే విధంగా హోదా, దర్పం చూపిస్తోంది కనకం. తను 'హౌజ్‌వైఫ్' అయితే, సుబ్బారావ్ 'హౌజ్ సబార్డినేట్'. అంట్లు తోమడం దగ్గర్నించీ అన్ని పనులకూ సూపర్‌వైజర్ కమ్ క్లర్క్ అన్నీ సుబ్బారావే ఆ ఇంట్లో.

పొద్దున్న లేచింది మొదలు ఆఫీసుకు పోయేదాకా క్షణం కూడా తీరదు సుబ్బారావ్‌కు. ఎపుడన్నా తీరిక చేస్కుని, పెళ్లయిన తొలినాళ్లని గుర్తుచేస్కునే ప్రయత్నం చేస్తాడు సుబ్బారావ్.

డాబా మీద పరుచుకున్న పండు వెన్నెల్లో, పరిచిన పరుపు మీద, మెరుపు తీగలాంట కనకం కోసం ఎదురు చూస్తూండేవాడు తను. పాలగ్లాసూ, మంచినీళ్లతో 'తను వచ్చిందని' చెప్పే విరజాజుల సువాసనతో విరహ వేదనతో ఉన్న ఒళ్లంతా పులకరించి పోయేది. 'ఏవండీ!' అంటూ ముంగి మూతి పెట్టి ఓరగా చూసే కనకాన్ని, 'ఏమిటండీ!' అంటూ పెనవేసుకుపోయేవాడు. అమా

---

## మా'నవ' లోకం!

ప్లాస్టిక్ పువ్వులు
ప్లాస్టిక్ నవ్వులు
ఇప్పుడు ప్లాస్టిక్ డబ్బులు!
సహజత్వం కోల్పోయిన
మా'నవ' సంబంధాలు!

## హైకూ!

నవ్వించే
కథలకు లోగో
భరాగో!
కదిలించే
బొమ్మల టాపు
బాపు!

-మిస్టర్ గుడి

---

యకంగా అతని కౌగిట్లో ఒదిగిపోయేది కనకం.

పెళ్లయి ఏడాది తిరక్కముందే తొలి కాన్పుతో మల్లెతీగలా ఉండే కనకం కాస్తా మంచం కోడులా మారిపోయింది.

ఆ తర్వాత, కనకం ప్రవర్తనలోనూ ఎన్నో మార్పులు వచ్చాయి. అవే సుబ్బారావ్ పాలిట యమ గండాల్లా మారాయి.

పెళ్లికి ముందు సింగిల్ కాట్‌లోనూ ఇంకా కొంత ఖాళీ జాగా ఉండేది ఇద్దరికీ. కానీ, ఇప్పుడో! డబుల్ కాట్‌లోనూ తను ఓ మూలకు పిల్లిలా పడుకోవాల్సిందే. ఆలోచనల్లో మునిగిన సుబ్బారావ్‌కు మళ్లీ గూడ్సు బండి కూత వినిపించడంతో ఉలిక్కిపడ్డాడు.

"ఏమయింది! చిన్నదానికి డ్రస్సు వేశావా?"

"ఆ! ఆ!" వేస్తున్నాను. కూతుర్ని ముస్తాబు చేసే

## ఊరు పొమ్మనదు... కాడు రమ్మనదు

అంతా పరిణామశీలమే
నింగీ నేలా నీరు నిప్పు
మనిషి మాను మేకు మేడ
నవ్వు లవ్వు పువ్వు
గుట్ట పిట్ట చెట్టు చేమ
సర్వం పరిణామశీలమే.
నిన్న నేడు అవుతుంది
నేడు రేపు అవుతుంది
రేపు...
ఇదో చక్రభ్రమణం
గతిశీలత సృష్టి మూలసూత్రం
విత్తు మొలక అవుతుంది
మొలక మహావృక్షమౌతుంది
ఏదో వొక పరిణామ క్రమంలో
అది మట్టి అవుతుంది.
ఏ వూరూ పొమ్మనదు
ఏ కాడూ రమ్మనదు
జీవితం... మరణం
పరిణామ క్రమంలో
రెండు బిందువులు.

-మునిసుందరం

పనిలో పడ్డాడు సుబ్బారావ్. ఇద్దరు పిల్లల్ని తయారు చేసి, తనూ తయారయి, పిల్లల్ని స్కూల్లో దింపి, తనూ ఆఫీసుకెళ్లిపోయాడు.

అప్పుడే టీ, టిఫిన్లు ముగించిన కనకం, మళ్లీ టీవీకి అతుక్కుపోయింది. అప్పుడే ఏదో చానల్‌లో మొదలయిన ఆడోళ్ల సీరియల్‌తో ఆ రోజుకు 'ఆరంగేట్రం' చేసింది. 'ఆడాళ్ల మాట వినని మగాళ్లనెలా దారికి తెచ్చుకోవాలన్న' అంశంతో నడుస్తున్న ఆ ఎపిసోడ్, యమ రంజుగా ఉంది కనకానికి.

మధ్యలో వచ్చిన అడ్వర్టయిజ్‌మెంట్ల గొడవకు ఆఫీసుకు పోయే ముందు మెల్లగా సుబ్బారావ్, 'నే ఆఫీసుకు వెళ్తున్నా' అన్న మాటలు కనకానికి వినపడనే లేదు. కానీ, కనకం చూస్తున్న సీరియల్ తాలూకు పాటలు మాత్రం మూడు వీధులూ దాటి మాడవీధిలోనూ వినపడుతున్నాయి.

విషయాన్ని గట్టిగా చెబితే "నీకు మల్లే నాకు చెవుడేం లేదు, మెల్లగా చెప్పు" అంటూ ఇంతకు ముందు కనకం ఇచ్చిన వార్నింగ్‌ను దృష్టిలో పెట్టుకునే మెల్లగా చెప్పాడు.

పనిమనిషి వచ్చి పనంతా ముగించుకొనే టైంకు టీవీలో వస్తున్న 'వంటా-వార్పు' ప్రోగ్రాం చూసినపుడు గానీ తన భోంచేయాలన్న ధ్యాస రాలేదు కనకానికి. అప్పటికి గాని ఆకలి గుర్తుకువచ్చి, లేచి స్నానం, భోజనం చేసి నడుం వాల్చింది కనకం.

ఆఫీసు నుంచి వచ్చి ఫ్రెషప్ అయి, టీ తాగి పిల్లల్ని హోంవర్క్ చేయించే పనిలో పడ్డాడు సుబ్బారావు. ఆరు కావస్తున్నా కనకాన్ని లేపే సాహసం చేయలేదు పిల్లలూ, సుబ్బారావూ.

ఆరుంపావుకి తనకిష్టమయిన సీరియల్ వచ్చే టైం కావడంతో టీవీలోనే సెట్‌చేసి ఉంచడం వల్ల ఆటోమేటిక్‌గా టీవీ ఆనయింది. ఉలిక్కిపడి నిద్రలోంచి లేచిన కనకం, ఫ్రెషయి, టీ తాగి మళ్లీ సీరియల్ ప్రపంచంలోకి వెళ్లిపోయింది.

తాను పెళ్లాంతో ఏదన్నా చెప్పాలన్నా, ఏ విషయమన్నా మాట్లాడాలన్నా ఏ కరెంటు పోయినప్పుడో లేక టీవీలో 'అంతరాయం' బోర్డు పడ్డప్పుడో మాత్రమే సాధ్యం అవుతుంది సుబ్బారావ్‌కు.

మార్కెట్ నుంచి కూరగాయలు తెచ్చి వంట మనిషికిచ్చి, వంటయిం తర్వాత పిల్లలకు పెట్టి, తనూ ఇంత తిని బెడ్‌మీద వాలిపోయాడు సుబ్బారావ్. నిద్రపట్టక పోవడంతో అటు ఇటు దొర్లుతూ నిద్రపోవడానికి

ప్రయత్నిస్తున్నాడు. ఇది నిత్యకృత్యమే అతనికి. కరెంటు పోతేనన్నా కనకం టీవీ వదుల్తుందన్న సుబ్బారావ్ ఆశ నిరాశే అయింది. ఈ "మాయదారి కరెంటు మాంచి ముహూర్తం చూస్కొని పోతుంది కానీ ఇలాంటపుడు ఎందుకు పోతుంది?" అని సుబ్బారావ్ విసుక్కున్న సందర్భాలెన్నో.

కనకం సీరియల్స్ అయిపోయి (తను చూసేసి) భోంచేసి, పడుకొనే సమయానికి, సుబ్బారావ్‌కు మరుసటి రోజు డైరీ తెరవడానికి ఇంకా కొన్ని గంటలే వ్యవధి ఉంటుంది, ప్రతిరోజూ.

బాబాయ్ కామేషం మీద యమకోపం వచ్చింది సుబ్బారావ్‌కు, మనసులోనే తనిష్టం వచ్చినట్టా తిట్టుకున్నాడు ఆయన్ని, కనకాన్ని ఏమీ అనలేక.

"బాపూజీ కలలుగన్నట్లు, అర్ధరాత్రి ఆడది ఒంటరిగా తిరగ్గలిగినపుడే మనకు నిజమయిన స్వాతంత్ర్యం వచ్చినట్లని" కాలేజీ రోజుల్లో రాజకీయ నాయకుడెవరో అన్న మాటలు గుర్తుకువచ్చిన సుబ్బారావ్‌కు విచిత్రంగా తనలో తనకే నవ్వు వచ్చింది. బాపూజీ ఈ రోజుల్లో గనుక ఉండుంటే "అర్ధరాత్రి దాకా ఆడది సీరియల్స్ చూడని రోజే మగాడికి నిజమయిన స్వాతంత్ర్యం" అనాల్సి వచ్చేది కాబోలు అనుకున్నాడు.

సరయిన శారీరక శ్రమ లేక, ఇంట్లో ఉండడం వలన అడ్డమయిన తిండీ తింటూ, టీవీలకు అతుక్కుపోవడం మూలాన సన్నటి కనకం కాస్తా బోండా కనకంగా తయారయింది. ఇప్పుడు కనకం పక్కన నిల్చుంటే 'ఏనుగు పక్కన శునకం'లా కనిపిస్తున్నాడు సుబ్బారావ్.

పెళ్లయిన కొత్తలో అత్తగారిచ్చిన బండిమీద కనకాన్ని కూర్చోబెట్టుకుని ఝామ్మంటూ తిరిగేవాడు సుబ్బారావ్. ఇప్పుడు బండి మొత్తం సీటూ సరిపోవడం లేదు కనకానికి. ఎలాగోలా కష్టపడి ఎక్కినా, ట్యాంకు మీద కూర్చుని బండి నడపాల్సి రావడంతో బ్యాలెన్సు నిలవక బండి నడపడం కష్టమయిపోయింది సుబ్బారావ్‌కు.

ఓ రోజు ఆఫీసు పనిమీద కొలీగ్‌ను, బండి మీద ఎక్కించుకొని పోవడం ఆటోలో వెళ్తున్నా కనకం కంట పడింది. ఇక సూస్కో సుబ్బారావ్ కథ "నన్నెక్కించుకు పోవడానికేమో వణికిపోతావ్, అదెవత్తో ఆఫీసు టక్కులాడిని మాత్రం ఝామ్మంటూ టాంక్‌బండ్ మీద తిప్పుతావా?" అంటూ గూడ్స్ బండి సౌండ్సుతో కడిగి పారేసింది కనకం సుబ్బారావ్‌ని.

అంత తిట్ల పర్వంలోనూ మధ్యాహ్నం టాంక్‌బండ్ మీద జరిగిన సంఘటన తలుచుకొని తనలో తనే నవ్వుకున్నాడు సుబ్బారావ్.

ఆఫీసు పనిమీద ఫైల్సు తీసుకుని, కొలీగ్ రమణితో, టాంక్ బండ్ మీది నుంచి బండి మీద పోతున్నాడు సుబ్బారావ్. బోండాం లాంటి కనకం వుండాల్సిన జాగాలో 'రంగీలా' లాంటి రమణి వుండడంతో మనసంతా తేలిపోతున్నట్లనిపించింది. ఉబ్బి తబ్బిబ్బవుతూ ఏదో లోకంలో ఉన్నట్లుగా ఫీలయ్యి స్పీడు మరింత పెంచాడు. "అరే! బాయ్ ఇంటితాన సెప్పే వచ్చినవా! జరా గీ లోకంల నడుపు బండిని" అంటూ ఓ గడ్డంవాలా అరవడంతో బండిని కాస్త ప్రక్కకు జరపడంతో సడన్ బ్రేకు వెయ్యాల్సి వచ్చి, బండి ఆగిపోయింది. అసలే టాంక్‌బండ్, హెవీ ట్రాఫిక్. మెల్లగా పక్కకు తీసి స్టాండు వేశాడు. ముఖానికి పట్టిన చెమట్లు తుడుచుకునే లోపలే ట్రాఫిక్ వాలా వంగి, ఏదో తీసుకుపోవడం సుబ్బారావ్ గమనించలేదు. రమణి మాత్రం కాస్త గమనించింది. రమని మాత్రం కాస్త గమనించింది. వీరలెవల్లో ఎన్నిసార్లు కిక్ కొట్టినా బండి స్టార్టవలేదు. సుబ్బారావ్ అవస్థ చూసిన రమణికి, ట్రాఫిక్‌వాలా వచ్చిన విషయం గుర్తుకువచ్చి చెప్పింది. పచ్చనోటు వదిలిం తర్వాత గానీ సుబ్బారావ్ ప్లగ్ తిరిగి ఇవ్వలేదు ట్రాఫిక్ కానిస్టేబుల్. అప్పటికిగాని అర్థంకాలేదు సుబ్బారావ్‌కు అది "రాంగ్ పార్కింగ్ జోనని." ఇదండి సుబ్బారావ్-బండి - కొలీగ్-ట్రాఫిక్-టాంక్‌బండ్ కథ.

"ఏమండీ! పిలుపు విని తనని కాదనుకున్నాడు సుబ్బారావ్. గూడ్సుబండి చప్పుల్లా గురగురగా వుండే కనకం వాయిస్ వీణ మీటినట్లు మెత్తగా వినిపించే సరికి.

## కొండను తొలచి

చదల, వ్యధల మేధావుల
బుర్రల్ని తొలచి
వెలికి తీశా, వెలికి తీశా
పచ్చినిజాన్ని వెలికితీశా
ఆదిమాధునిక మానవుడికి మధ్య
వ్యత్యాసమసలే లేదన్న
పచ్చినిజాన్ని వెలికితీశా!

-యం. భండారి

"ఈ రోజు మా అమ్మా నాన్న వస్తున్నారట, పొద్దున్న ఫోన్ చేశారు" కనకం చెప్పింది విని అప్పటికి గానీ, అర్థం కాలేదు సుబ్బారావ్‌కు కనకానికి ఇంత మెతకదనం ఎలా వచ్చిందో!

సాయంత్రానికల్లా ఆటో దిగారు అత్తామామలు. తమ కూతురు పెట్టే బాధలన్నీ భరించే భర్తగా సుబ్బారావంటే అభిమానం వాళ్లకు.

తల్లిదండ్రులను మచ్చిక చేసుకునే పనిలో పడింది కనకం. వాళ్ల నుంచి పదో పరకో రాబట్టాలన్న ఆలోచనతో ఉంది.

తనే స్వయంగా వంట చేసి వడ్డించింది. సుబ్బారావ్‌కు ఇదంతా కలా నిజమా అర్థం కాలేదు. అత్తామామలు ఇక్కడే ఉండిపోతే ఎంత బాగుండు అనుకున్నాడు. ఏదో ఒకటి రెండు రోజులు కాబట్టి ఈ రాచ మర్యాదలు కానీ, ఇక్కడే ఉండేట్లయితే వాళ్లకూ నాగతే పడుతుందేమో అని సర్దిచెప్పుకున్నాడు.

కనకం తండ్రి రంగారావ్‌కు మంచి వ్యాపారవేత్తగా పేరుంది బెజవాడలో. ఆయన చిన్ననాటి మిత్రడొకడు సిటీలో ఏదో పెద్ద బిజినెస్ స్టార్ట్ చేస్తున్నాడట. అందులో కనకానికి ఉద్యోగం వెదికే పనిలో సిటీకి వచ్చారు తలిలదండ్రులిద్దరూ.

నాల్రోజులు సిటీ అంతా తిరిగీ తిరిగీ, కనకానికి ఉద్యోగం ఖాయం చేసేశాడు రంగారావ్.

హౌజ్‌వైఫ్‌గా సర్వసౌఖ్యాలూ మహారాణిలా అనుభవిస్తున్న కనకానికి ఉద్యోగం చేయడం ఇష్టం లేకున్నా, తల్లిదండ్రుల ప్రోద్బలంతో కొత్త ఉద్యోగంలో చేరిపోయింది.

హౌజ్‌వైఫ్ కనకం కాస్తా 'క్లర్క్ కనకం'గా మారిపోయింది. సుబ్బారావ్‌కు జీవితంలో మంచి రోజులు వచ్చినట్లనిపించింది. టీవీల్లో వచ్చే చెత్త సీరియల్లన్నింటినీ సెన్సార్ బోర్డు సెన్సార్ చేసినంత హాయిగా అనిపించింది.

తన భార్యలో ఏదో కొత్త మార్పు. కనకం జీవితంలో పాత చెత్త సీరియల్ ముగిసి సరికొత్త సీరియల్ మొదలైన ఫీలింగ్.

ఈ సీరియల్‌లో రేపు ఏం జరుగుతుంది, ముగింపు ఎలా వుంటుందోనన్న 'సీరియల్ జీవితపు' ఉత్కంఠ. ఇప్పుడు కనకం నిజ జీవితంలో మొదలయింది.

ప్రొద్దున లేచింది మొదలు తయారవడం, పిల్లల్ని తయారు చేయడం, ఆఫీసుకెళ్లడం, ఆఫీసు వర్కు సాయంత్రం ఇంటికి రాగానే ఇల్లు సర్దడం, పిల్లల్ని చదివించడం కనకం దినచర్యగా మారిపోయింది.

"నువ్వు ఆఫీసులో వెలగబెట్టే రాచకార్యాలు ఏమున్నాయ్, ఫ్యాన్ల కింద కూర్చొని రావడమేగా" అంటూ భర్తను దెప్పిపొడిచే కనకానికి, నానాయాతనా పడి ఇంటికి చేరుకున్నాక, తన భర్త నిజంగా తన పాలిటి దేవుడే అనిపించింది.

హౌజ్‌వైఫ్‌గా ఉన్నప్పుడు ఇంటిపని పట్టక, టీవీ మోజులో పడి అష్టకష్టాలూ పడి ఆఫీసు నుంచి వచ్చిన భర్తనూ, స్కూలు నుంచి వచ్చిన పిల్లల్నీ పట్టించుకోక చేసిన నిర్లక్ష్యం తలుచుకొని ఏడుపొచ్చింది కనకానికి.

"ఎంత ఓపిక ఉండకపోతే, ఆఫీసు నుంచి వచ్చిన తరువాత కూడా తన భర్త పిల్లల్నీ, ఇంటినీ చూసుకునే వాడు" అన్న ఆలోచన వచ్చినప్పుడు, కన్నీళ్లాగలేదు కనకానికి.

అనవసరపు తిళ్లు తగ్గి, పనిభారం పెరిగి, బోండాం కనకం కాస్తా మునుపటి మల్లెతీగెలా సన్నబడడంతో గర్వంగా పొంగిపోయాడు సుబ్బారావ్, హౌజ్‌వైఫ్ కనకాన్నీ – క్లర్క్ కనకాన్నీ పోల్చుకుంటూ.

సీరియల్ మధ్యలో పిల్లలేదన్నా అడిగితే 'గయ్'మనే కనకానికి, ఇప్పుడు ఆ సీరియల్లంటేనే ఎలర్జీ.

ముఖ్య వార్తలన్నా వినాలని వార్తలు పెట్టమని భర్త అమాయకంగా అడిగినా సీరియల్ వచ్చే చానల్‌ని మార్చని కనకానికిపుడు ఆఫీసు నుంచి రాగానే పిల్లల్ని చదివించడం, భర్తకు ఏం కావాలో చూసుకోవడంలో ఇంత తృప్తి ఉంటుందా అనిపించింది. "ఏయ్! సుబ్బారావ్! నుండి ఏమండీ! సుబ్బారావ్‌గారుకు మారిపోయింది ఆయన స్టోరీ.

"ఒక వెలిగే దీపమే మరో దీపాన్ని వెలిగిస్తుందన్న గీతాంజలి స్ఫూర్తి, శ్రమైక సౌందర్యం తెలిసిన వాళ్లే ఇతరుల మంచితనాన్ని గుర్తించగలుగుతారన్న కనకం జీవితంలోనూ స్ఫూర్తిని నింపింది.

పని మనిషిని తీసేసి ఇంటిపనీ, వంటపనీ తనే చూసుకుంటుంది కనకం. సుబ్బారావ్‌కు మాత్రం కామేషం బాబాయ్ గుర్తుకు వచ్చినప్పుడల్లా గుండె రగిలిపోతూనే ఉంది. అతను చెప్పింది వినే కదా తను హౌజ్‌వైఫ్‌ని పెళ్లి చేస్కుని, నానా యాతనా పడింది అనుకున్నాడు. జీవితంలో శ్రమ విలువ తెలియని వ్యక్తులకు 'జీవితం' విలువ కూడా తెలియదని ఎప్పుడో ఏదో మ్యాగజీన్‌లో చదివిన జీవిత సత్యం గుర్తుకు వచ్చింది సుబ్బారావ్‌కు.

అప్పుడే స్కూలు నుంచి వచ్చిన ఫస్ట్‌క్లాస్ చదివే

# అరుగు

ఆ అరుగు నాకు బోధివృక్షం కన్న గొప్పది
ఎందుకంటే ఆ అరుగు మా అమ్మ కూర్చొనేచోటు
ఆ అరుగుమీదే అమ్మ నాకు జీవిత పాఠాలు నేర్పేది
మనకు ఉన్నంతలో లేనివాళ్ళకి సాయం చేయమని
అమ్మ నాకు అక్కడే చెప్పింది
ఆ అరుగు మీదే నా బాల్యం మొదలయ్యింది
అక్కడే అమ్మ నాకు పాలిచ్చేది
లాలించేది గారం చేసేది
అన్నం తినిపించేది కథలు చెప్పేది
లోకమంటే ఏమిటో తెలిసేటట్టు చేసింది
అల్లరి చేస్తే రెండు కొట్టి
అదే అరుగుమీద పడుకోబెట్టేది
బయటకు వెళ్ళే పిల్లల కోసం
అందరి తల్లులు గుమ్మం దగ్గర నిలబడి ఎదురుచూస్తే
అమ్మ అరుగు మీద కూర్చొని నా కోసం ఎదురు చూసేది
అదే అరుగుమీద అక్క చెల్లి నేను
అమ్మతో కలసి అష్టచెమ్మలు ఆడేవాళ్ళం
నేను గెలిచినప్పుడు అమ్మ పొంగిపోయేది
ఓడినప్పుడు కుంగిపోయేది
అది చూసి వాళ్ళు నా వైపు ఈర్ష్యతో చూసేవాళ్ళు
రోజంతా ఇంటి పని చేసి ఖాళీ దొరికినప్పుడు
అమ్మ ఆ అరుగు మీద మౌనంగా కూర్చొనేది
శ్రీశ్రీ కవిత్వం రావిశాస్త్రి కథలు
అదే అరుగుమీద చదివాను
కోల్‌కత్త గార్డెన్ రీచ్ రైల్వే ఆస్పత్రిలో నాన్న చనిపోయాడని
తెలిసిన రోజున అమ్మ నన్ను దగ్గరకు తీసుకొని
మీ నాన్న ఇక లేదురా అని అదే అరుగుమీద
అమ్మ గుండెలవిసేలా ఏడవడం నాకు బాగా గుర్తు
అంత తొందరగా నాన్న ఓ జ్ఞాపకంలా
మిగిలిపోతాడని అమ్మ అనుకోలేదు
ఆ రోజు నుంచి మా కోసం
అమ్మ ఆ అరుగుమీదే ప్రణాళికలు వేసింది
మమ్మల్ని ప్రయోజకుల్ని చేసింది
అప్పుడే కాలం నా కంట్లో మన్ను పోస్తుందనుకోలేదు
ఆరోజు ఉదయం తొమ్మిదింబావుకి
అమ్మ నావైపు జాలిగా చూస్తూ
అదే అరుగుమీద నా చేతుల్లో తుదిశ్వాస విడిచింది
అమ్మ పోయిన రోజు నుండి పెద్దకర్మ వరకు
మౌనమునిలా నేను అదే అరుగుమీద కూర్చొని
అందర్నీ చూస్తూ బావురుమనేవాణ్ని
ఎందురు ఓదార్చినా అమ్మలేని లోటు తీరేది కాదు
ఎంతమంది అక్కడ కూర్చొన్నా
అమ్మలేని ఆ అరుగు శూన్యంగా కనబడేది
అమ్మకి ఇష్టమైన జిలేబీ
ఆ అరుగుమీద నా పిల్లలు తింటుంటే
అచ్చం అమ్మ తింటున్నట్టే నాకనిపించేది
జీవితాలు విశాలమైన కొద్దీ ప్రదేశాలు ఇరుకవుతై
ఇప్పుడు అక్కడ అరుగు లేదు
ఆ స్థానంలో డైనింగ్ టేబిల్ వచ్చింది
అక్కడ నేను భోజనానికి కూర్చున్నప్పుడు
అమ్మ నాకు అన్నం తినిపించినట్టుంటుంది
ఇంట్లో నేను సోఫాలో కూర్చున్నప్పుడు
సోఫాలో కూర్చున్నట్టుండదు
అమ్మతో కలిసి అరుగుమీద కూర్చున్నట్టుంటుంది
ఇంటికి అరుగు సింహాసనం
నా కంటికి ఆ అరుగు బోధివృక్షం

**–చొక్కర తాతారావు**

తన కూతరు పండు వాళ్లమ్మతో చెప్పే మాటలు పక్క నుంచి వింటున్నాడు సుబ్బారావ్.

"మమ్మీ! నేను రేపట్నుంచి స్కూలుకి వెళ్లను."

"ఏమ్మా! ఎందుకనీ?" బుజ్జగిస్తున్నట్లుగా అడిగింది కనకం.

"మరేమో, హోంవర్కు సరిగా చేయలేదని, మా టీచర్ నాకు పనిష్మెంట్ ఇస్తుంది. అందుకే మమ్మీ నేను స్కూలుకు వెళ్లకుండా, నువ్వు ఇదివరకు ఉన్నట్లుగా హౌజ్‌వైఫ్‌గా ఉంటా మమ్మీ. ఎంచక్కా సీరియల్స్ చూడొచ్చు, ప్రోగ్రామ్స్ చూడొచ్చు, టీచర్ పనిష్మెంట్స్ ఉండవ్" అని ముద్దుముద్దుగా అంటున్న కూతురి మాటలు విని గుండెల్లో బాంబు పడ్డట్టుగా అదిరి పడడం కనకం వంతు అయింది. ■